# పారిజాతం



వల్లభనేని అశ్వినికుమార్

# మాలిక


1. అమాహా 1
2. మాలి 9
3. లేమి 21
4. పంజరం 31
5. గోడ 43
6. ఒలుకులు 57
7. సంకెళ్ళు 63
8. రెప్పచాటు లోకంలో 85
9. చెరువు 97
10. పులివేట 115
11. పారిజాతం 139
12. ఎవరు పిలిచేది? 157
13. భవాని 163
14. కనక 185
15. మావుళ్ళయ్య 187
16. మంచుపెట్టె 191
17. పెళ్ళిచూపులు 199
18. ప్రిన్స్ 203
19. కల్యాణి 217
20. రాణి విఠోభా 225
21. రేణు 249
22. మహాబలి 259
23. దొమ్మేరు 267
24. మరో మజిలీ 275
25. ఎవరు ముందు? 283
26. విపులాచ పృథ్వి 285
27. హోరు 287
28. గూడు వదిలిన పక్షి 293

**కా**తే పసిఫిక్ ట్రైస్టార్ విమానం ముప్పయివేల అడుగుల ఎత్తు నుండి మెలమెల్లగా దిగటం మొదలుపెట్టింది. అప్పటివరకూ మబ్బుల్లో తేలుతూ విమానం ఎగురుతుంటే – అంతో ఇంతో మధువు మత్తులో తూలుతూ బిజినెస్ క్లాస్‌లో ఉన్న ప్రయాణికులు బెల్టుతో సరిచేసుకున్నారు.

అప్పటివరకూ అందరికీ నవ్వుతూ సేవలందించిన విమాన సిబ్బంది ల్యాండింగ్‌కి సిద్ధమవుతున్నారు.

జె.కె.కి విమాన ప్రయాణం, టేకాఫ్‌లు, ల్యాండింగ్‌లు కొత్త కాకపోయినా, అతనికి గాలిలో ప్రయాణం ఎప్పుడూ థ్రిల్లింగ్‌గానే ఉంటుంది. మరో పావుగంటలో హాంగ్‌కాంగ్ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో ఆ ట్రైస్టార్ దిగబోతున్నది. అతనికి కంపెనీ పనిమీద హఠాత్తుగా బయలుదేరడానికి కారణాలు అన్నీ మనసులో మెదిలాయి. తానయితే ఒక వారం రోజులు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని అనుకున్నా – తప్పక విమానం ఎక్కాల్సి వచ్చింది. ఒంట్లో నల్లగా ఉన్నా అంతగా ఆలోచించలేదు. "చూద్దాం అనుకోని ప్రయాణాలు కొన్ని ఎంతో ఆనందంగా గడిచిపోతాయి!" అనుకొని చిన్నగా నవ్వుకున్నాడు.

హాంగ్‌కాంగ్ విమానాశ్రయం రద్దీ నుంచి బైటకు వచ్చేసరికి గంట పట్టింది. స్వాగతం చెప్పే ప్రదేశంలో అతని పేరుతో ఒక ప్లేకార్డ్‌తో కంపెనీ రిప్ నిలబడి ఉన్నాడు నవ్వుతూ. కుశల ప్రశ్నల తర్వాత లెక్సస్‌లో బేటన్నెల్లోంచి ప్రయాణించి,

హాంగ్‌కాంగ్ హార్బర్ ప్రక్కనే ఉన్న ఫ్యూరమా హోటల్‌లో జె.కె.ని దింపి మర్నాడు కార్యక్రమం, ఆ మర్నాడు సమావేశం వివరాలు ఇచ్చి, కంపెనీ వ్యక్తి వెళ్ళిపోయాడు.

హోటల్ స్వీట్‌లో నుంచి 'బే' చూస్తుంటే ఎంత సమయం అయినా గడిచిపోతుంది. కౌలూన్‌కి వెళ్ళే ఫెర్రీలు తిరుగుతూనే ఉంటాయి. జనం ఎప్పుడూ పరుగులు పెడుతూనే ఉంటారు. చీకటి పడగానే ఒక్కసారిగా వెలుగు ముద్దలా అయిపోతుంది, 'బే'కి రెండు ప్రక్కలా. హార్బర్ జలాలు కోటి దీపాలతో మిలమిలా మెరిసిపోతుంటాయి. ఆకాశానికి, సముద్రానికి తేడా చెరిగిపోయింది. బడలికతో ఏమీ తినకుండానే నిద్రపోయాడు జె.కె.

తర్వాతి రెండు రోజులూ క్షణం తీరిక లేకుండా వ్యాపార వ్యవహారాలు, సమావేశాలతో తలమునకలుగా ఉండి, ఇతర విషయాలపై మనసు పెట్టలేదు. ఈ రెండు రోజులూ పెద్దగా ఆహారం తీసుకోలేదు కూడా – అలసినట్లయింది.

✣ ✣ ✣

మూడోరోజు మధ్యాహ్నం గాని పనిలో నుంచి బైటపడలేకపోయాడు. ఆ సాయంత్రం హోటల్ హెల్త్ క్లబ్‌లో స్టీమ్‌బాత్ చేసి, కాఫీ షాప్‌లో కూర్చున్నాడు. తాను ఇదివరకు హాంగ్‌కాంగ్ వచ్చినప్పటికీ ఇప్పటికి ఎంతో తేడా కనబడుతోంది. తేడా ఎక్కడుంది మరి? ఇదే హార్బరు, ఇవే దీపాలు, ఇవే ఆకాశ హర్మ్యాలు – మరి ఎక్కడుంది? ఈ ప్రజల్లో – ఈ హాంగ్‌కాంగ్ పౌరుల ఆలోచనలు – నడవడిలో మార్పు స్పష్టంగా కనపడుతోంది – ఎందుకు. ఇంకో ఆరునెలల్లో వీరు కమ్యూనిస్టు చైనాలో కలవబోతున్నారు. వీరిని ఏదో తెలియని భయం ఆవహిస్తోంది. జె.కె.కి స్పష్టంగా తెలుస్తోంది. అతనికి కూడా ముందుముందు తన వ్యాపార వ్యవహారాలు ఎలా నడుస్తాయోనని భయం కూడా ఉంది. "గుడ్ ఈవెనింగ్ సర్" అని సన్నని గొంతు వినిపించింది. ఆలోచనల పొరల్లో నుంచి లీ నవ్వుముఖం కనపడింది. ఆ ఉదయం లీకి ఫోను చేసిన విషయమే మర్చిపోయాడు. గ్రీట్ చేసి, కూర్చోబెట్టాడు. కాఫీ ఆర్డర్ ఇచ్చి కుశల ప్రశ్నలు వేశాడు. పోయినసారి తాను హాంగ్‌కాంగ్ వచ్చినప్పుడు గైడ్ – ఎస్కార్ట్ కావాలంటే తన కంపెనీవాళ్ళు లీ ని పంపారు. చూడవలసినవన్నీ ఎంతో ఓర్పుగా వివరంగా తెలియజెప్పి ఒక్క రోజు మాత్రమే తనకి సమయం ఉంది – వెళ్ళేప్పుడు తన బిజినెస్ కార్డ్ ఇచ్చి బై చెప్పి వెళ్ళిపోయింది. ఇంకా హాంగ్‌కాంగ్‌లో చూడవలసింది

ఎప్పటి నుంచో ఈ గోడ ఇక్కడే ఉంది!

రోజూ ఈ గోడను చూస్తూనే ఉన్నాడు!

కాని ఈ రోజు, అవతల కదులుతున్న హరిణిని చూసినప్పుడే, ఈ గోడను గమనించాడు!

సాదా సీదాగా, ఆ ఇంటికి, ఈ ఇంటికి మొక్కుబడి హద్దుగా కట్టింది. ఇన్నాళ్ళు దాని సంగతే పట్టించుకోలేదు. ఏనాడు అది తనకు అడ్డుగా అనిపించనూ లేదు!

సుజని ప్రతి పండగకూ పాయసం ఈ గోడమీద నుంచే అందించేది! సంక్రాంతి రోజుల్లో పంచదార అరిసెలు ఈ గోడ దాటే వచ్చేవి! తను లోపల ఉంటే 'అన్నయ్యా' అని గట్టిగా పిలిచి, తనకే అందించేది! అప్పుడెప్పుడూ ఈ గోడ ఉన్నట్టు తను అనుకోలేదు.

మరి హరిణి వచ్చి ఈ గోడను అడ్డుగా నిలబెట్టిందా? "హరిణి, మా వసంత కూతురు. ఇక్కడే సిద్ధార్థలో అదేదో క్రొత్త కోర్సు బి.సి.ఎ.లో చేరింది. హాస్టలు వద్దు – ఇక్కడే ఉండమన్నాను" అంటూ సుజని హరిణిని తన ముందు నిలబెట్టింది.

"హాయ్, అంకుల్..." అంటూ మెరిసే కళ్ళతో నవ్వింది!

"అంకులూ – పెంకులూ ఏమిటే, మామయ్యా అను" అంటూ సుజని సలహా ఇస్తుంటే తనకు నవ్వాగలేదు!

హరిణీకి, వోణీల నుంచి పంజాబీలకు, గాగ్రాలకు – ఆదివారాల్లో 'జీన్స్'కూ మారటానికి ఒక విద్యాసంవత్సరం కూడా పట్టలేదు!

పులిపాక నుంచి వచ్చినప్పుడున్న 'జడ' కూడా తరువాత ఎన్నో రూపాంతరాలు చెందింది. చెవుల మీదికి రింగులుగా, నుదుటి మీద ముంగురులుగా, 'ఫ్రెంచి ప్లెయిట్స్'గా, ఇంకా ఎన్నో స్టైల్స్‌లో...! ఇవన్నీ రూపాంతరాలే. వీటికితోడు అగ్నికి ఆజ్యం పోసినట్లు ఈ తొమ్మిది నెలల్లోనే శారీరకంగా, మానసికంగా 'అమ్మాయి' నుంచి 'ఆడది'గా పరిణతి చెందింది! అందుకు చాలావరకు క్వాలిటీ ఐస్‌క్రీం, కాలేజీ వాతావరణం, టి.వి. ఛానల్సు దోహదం చేసి ఉంటాయా?

'ఈ పుస్తకాలన్నీ చదివారా?' కొంత ఆశ్చర్యం, కొంత అనుమానంతో తనను అడిగినప్పుడు ఏం సమాధానం చెప్పాలి? ఈ కాసెట్లన్నీ వింటారా? ఈ సి.డి.లన్నీ చూస్తారా? ఎందుకింత ఉత్సుకత? ఎంత ఉత్సాహం!

ఈ తొమ్మిది నెలల్లో హరిణి సంగీత జ్ఞానం వింత పోకడలే పోయింది. "మొదట గిచ్చుళ్ళు నిన్నే గిచ్చా..." మొదలు; మెరియా కేరీ సోలోలు 'బాక్‌స్ట్రీట్ బాయిజ్' సాఫ్ట్ రాక్; "క్విట్ ప్లేయింగ్ గేమ్స్ విత్ మై హార్ట్" వరకు వచ్చింది.

ఒకరోజు తనతోపాటు యూనివర్శిటీకి వస్తానని కార్లో బయల్దేరింది. "క్లోజ్ యువర్ ఐస్.. మేక్ ఎ విష్...'! పాటని స్టీరియోలో వింటుంటే "ఓ అంకుల్ – మీకు బాగా నచ్చిందా..."

"ఐ లవ్ దిస్ సాంగ్". తర్వాత కూడా ఈ పాటను హమ్ చేస్తూ "వాట్ ఈజ్ యువర్ విష్?" అంటూ హరిణి తనను వెన్నాడుతూనే ఉంది.

తన నాలుగు పదుల జీవితంలో తొమ్మిది పది నెలలు, చాలా తక్కువ కాలమే అయినా, హరిణి మనసు, తనువు, పరిణామక్రమం, తనకు దగ్గరైన వైనం ఆ కాలానికే ఎంతో ప్రాముఖ్యత సంతరించి పెట్టింది.

తన ఒంటరి బ్రతుకు, ఎడతెగని ఏకాంతపుటుదయాలూ, ఎంతకూ కదలని సాయంకాలాలూ, ఇవన్నీ తనను హరిణికి మరింత చేరువ చేశాయి.

*ఈ మధ్యనే 'ఊపిరి' అని సినిమా వచ్చింది. దీనికి మూలం ఫ్రెంచ్ 'ఇన్‌టచబుల్స్' – నిర్మాతలు నిజమైన సంఘటనలతో కథ నడిపినట్లు చెప్పారు. ఇపుడు మీరు చదువబోయేది దీనికంటే ఆర్ద్రమైన యధార్థ గాథ. మన కళ్ళు తడిపే కనురెప్ప కథ!*

**ముందుమాట :**

పారిస్‌లో ఎల్లే పత్రిక సంపాదకుడు జీన్ డొమినిక్ బాబి (43 సం॥లు) ఒకరోజు మధ్యాహ్నం కారులో ప్రయాణం చేస్తూ హఠాత్తుగా కోమాలోకి జారిపోయాడు (డిసెంబరు 8, 1995).

అతని రోగాన్ని 'లాక్డ్ ఇన్ సిండ్రోమ్' అన్నారు. శరీరమంతా చచ్చుబడిపోయి, మెదడు మాత్రం పనిచేస్తున్నది. కేవలం ఒక ఎడమ కనురెప్పలు కదపగలుగుతున్నాడు!

ఆ రెప్పపాటు కదలికతో, అక్షరం అక్షరం కూర్చి, తన భావాల్ని, బాధల్ని ఓర్పుగా ఒక సెక్రటరీ సాయంతో పుస్తక రూపంలో తెచ్చాడు!

❖ ❖ ❖

ఆ రోజు కూడా ఉదయాన్నే నిద్రలేచాను కానీ అదే నిద్ర నుంచి లేవటం చివరిసారి అని అనుమానం రాలేదు.

ఆకాశం మబ్బులతో మసకబారింది. వాతావరణం మూగగా మూలుగుతోంది. జనాలు ఏదో దిగులుగా తలలు వంచుకుని సాగిపోతున్నారు. పారిస్ బస్సులు, రైళ్ళు అన్నీ సమ్మెలో ఉన్నాయి. అస్తవ్యస్తమైన జనజీవితం, ప్రతి పౌరుడూ ఏదో శిక్షలాగా అనుభవిస్తున్నాడు.

నేను కూడా ఈ అయోమయంలోనికి అడుగుపెట్టాను. రోజువారీ పనులు, ఇప్పుడవే ఒక మాయలా అనిపిస్తున్నా – మామూలుగానే జరిగిపోయినాయి.

ఈ రోజేకదా, ఆ కొత్త మోడల్ జర్మనీ కారు తీసుకురమ్మని చెప్పాను! పారిస్‌కి దూరంగా ఉన్న మా బాబు థియోఫిల్‌ని, ఇంటికి తీసుకురావాలని అనుకున్నాను!

అపార్ట్‌మెంట్ మెట్లు దిగుతుంటే కొత్తగా పెట్టిన పాలిష్ వాసన వస్తోంది.

ఇదే చివరి వాసన – నాకు తెలిసేది అని కూడా తెలుసుకోలేకపోయాను.

అదిగో తళతళ మెరిసే కారుని ఆనుకుని తెల్లని దుస్తుల్లో నవ్వుతూ నిలబడి ఉన్నాడు డ్రైవర్.

ఎల్లే పత్రిక కార్యాలయంలోనికి రావటం, ఎడిటోరియల్ గదిలో మధ్యాహ్నం వరకు అంతా సవ్యంగానే జరిగిపోయింది.

లంచ్ అందరం కలిసే చేశాం. అప్పుడు కూడా అదే ఆఖరి భోజనం అని అనుమానం రాలేదు. మెల్లగా ఆఫీసు గది వదలి క్రిందికి వచ్చి, కారు డ్రైవరు సీటులో కూర్చుని బాబు దగ్గరకు బయలుదేరాను. అప్పటికి మధ్యాహ్నం 3 గంటలయింది. కారు పోనిస్తుంటే రోజూ తిరిగే రోడ్లయినా అంతా కొత్తగా అనిపించసాగింది. ఏదో తెలియనిచోటుకు పోతున్నట్లు మా కారుని దాటి పోతున్న కారు రెండుగా కనిపించింది.

అక్కడ కూర్చున్నది బాబు కదూ! సరిగ్గా కనపడటంలేదేమి? బాబుని కారెక్కించుకుని, డ్రైవర్‌ను కారు పోనిమ్మని నేను వెనకసీటులో కూర్చున్నాను. తలంతా ఇలా చెమటలు కారుతున్నాయేమిటి? నా తల వాలిపోతుంటే అంతా అయోమయంగా అయిపోతుందేమిటి? అక్కడికి దగ్గర్లో ఉన్న చెల్లి – నర్స్ డైయోని దగ్గరకు పోనిమ్మన్నట్లు గుర్తు. ఆ తర్వాత ఎక్కడికి జారిపోతున్నాను? ఏదో

హిపొక్రైటిస్, ఒట్టువేసి – డాక్టరు పట్టా పుచ్చుకుంటున్న క్షణంలో తానూ, తన తలిదండ్రులు, సీటు కొనడానికి, తర్వాత ఆరు సంవత్సరాల మొద్దు చదువుకి, సబ్బుకు, పౌడరుకు కూడా డబ్బు కోసం ఎన్ని కష్టాలు పడింది – మరిచిపోవటానికే ప్రయత్నించాడు! ఇప్పుడు తను చేయబోయే వృత్తి – పూర్వాపరాలు ప్రక్కనపెడితే తన స్టెతస్కోప్‌తో ఈ విశాల ప్రపంచాన్ని జయించటానికి సిద్ధంగా ఉన్నాడు!

డాక్టరు అయిన తర్వాత తొలిసారిగా తన ఊరికి వచ్చినపుడు ఆ చిన్న పల్లెటూరి జనం, తనపట్ల చూపిన గౌరవం, అతనిలో గర్వాన్ని నిద్రలేపింది. తను వీళ్ళందరికంటే గొప్పవాడు! తను డాక్టరు కదా!

మొదటి ప్రాక్టీసు – ఊరికి దగ్గర్లో జంక్షన్లోనే మొదలుపెట్టాడు. అందరు, డాక్టరు బాబు, డాక్టరు బాబు అంటుంటే పొంగిపోయాడు. మొదట్లో జనం కూడా బాగానే వచ్చారు. ఎవరూ డబ్బు ఇచ్చేవారు కాదు. ఎందుకంటే వాళ్ళ దగ్గర డబ్బు ఉండదు కదా!

పండక్కు, పబ్బానికి అవీఇవీ తెచ్చి ఇచ్చి దణ్ణంపెట్టి దీవించి వెళ్ళేవారు! అయితే అంతవరకూ ఆ చుట్టుపక్కల వైద్యం చేసే డిగ్రీ లేని డాక్టరు చూస్తూ ఊరుకోలేకపోయాడు. ఇతను ఎక్కువ కాలం ఇక్కడ ఉంటే తన సంపాదనకు, తన సామర్థ్యానికి కూడా అపాయమనేనని నమ్మి, ఒక వయసులో ఉన్న నర్సుని ఇతని దగ్గర చేర్పించి, తర్వాత ఒక దొంగ పేషెంటును పంపి, ఒక రాత్రికి

రాత్రి కేసులో ఇరికించగలిగాడు. తర్వాత పోలీసులు, అయిన ఊళ్ళో అల్లరి! నిజం దేవుడెరుగు – అవమానంతో అక్కడ ఉండలేక టౌనుకు చేరాడు!

అప్పుడే తెలిసింది – తన డిగ్రీకి ఉన్న విలువ! టౌన్‌లో ఉట్టి డాక్టరు డిగ్రీ – ఎవరు లెక్కచేస్తారు? కనీసం ఎమ్‌డి లేదా పిల్లల డాక్టర్ అయివుండాలి. లేకపోతే బోర్డు పెట్టినా జనం పట్టించుకోరు! అతను త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుని అక్కడకు అరవై మైళ్ళ దూరంలో అశ్వారావుపేటలో బోర్డు పెట్టి, శ్రద్ధగా హాస్పిటల్లో కూర్చున్నాడు. ఎక్కడో అదృష్టం ఉండి – అతని ప్రాక్టీసు త్వరలోనే అందుకుంది! అతని మీద అతనికి నమ్మకం కుదిరింది. అంతేకాక అతనికి పిల్లనిస్తామని సంబంధాలు కూడా వచ్చాయి.

❖ ❖ ❖

సంవత్సరం తిరిగేసరికి – పదిపడకల ఆసుపత్రితోపాటు రెండు బెడ్‌రూంల ఇల్లు, భార్య – సంసారం అన్నీ ఏర్పాటు చేసుకున్నాడు.

అయిదు సంవత్సరాలు – ఇద్దరు పిల్లలు – రాత్రి పగలు పేషెంట్లు – ఎన్నాళ్ళు చేసినా, పెరుగుతున్న వ్యయం! చాలని ఆదాయం! మనిషిని ఆశ నిలవనీయదుకదా! అందులోనూ డబ్బు సంపాదించాలనే ఆరాటం ఉన్నప్పుడు – ఎప్పుడూ కొత్త దారుల కోసం వెతుకుతూనే ఉంటాడు!

ఇరాక్, ఇరాన్ దేశాలలో డాక్టర్ల అవసరం ఉంది. నెలకు యాభైవేల పైనే జీతాలు వస్తాయి అని వార్తాపత్రికల ద్వారా, తనతో చదివిన ఒకరిద్దరు చెప్పగా, తెలుసుకు ఆ ప్రయత్నాలు మొదలుపెట్టాడు. హైదరాబాద్ ఇంటర్వ్యూలకు, పేపరులో అడ్రసులకు అప్లికేషన్లు, ఇరాన్‌లో ఉన్న తన దూరపు చుట్టం అయిన మరో డాక్టర్ ఫోన్‌నెంబర్ తెలుసుకుని, ప్రయత్నాలు ముమ్మరం చేశాడు!

అయిదారు నెలల్లో అశ్వారావుపేటలో ప్రాక్టీసు మూసి, భార్యని, పిల్లల్ని అత్తగారింటికి పంపి, అతను నిర్దిష్టమైన గమ్యం, 'ఎశ్యూర్డ్‌జాబ్' లేకుండానే హైదరాబాద్ నుంచి బొంబాయి బస్సులో ప్రయాణం చేసి, వారానికి ఒకసారే వెళ్ళే 'ఇరాన్ ఎయిర్'లో బొంబాయి నుంచి టెహ్రాన్ చేరాడు. అప్పటికే ప్రయాణంతో ఒళ్ళు హూనమై ఉంది.

మీరు కూడా నాతోబాటు ఈ వంతెన దగ్గర బస్సు దిగండి! కింద నిండుగా కదిలే కాలవ చూడండి ఒక్క నిమిషం! నీటిపై నుండి విసురుగా వస్తున్న గాలి వినండి! నీటిలో మెరుస్తున్న బంగారం చూడండి! పడమటాకాశంలో దూరంగా పడకటింటికెళ్ళిపోతున్న పొద్దు చూడండి!

కాలవ గట్లకు కాపలా కాస్తున్న మామిడి చెట్ల ధీమా చూడండి!

ఇప్పుడు – ఈ వాలులోంచి క్రిందకి, గట్టుమీదికి జాగ్రత్తగా దిగుదాం. ఒక్కసారిగా ఊపు వస్తుంది. నడక పరుగులా మారిపోతుంది. తూలకుండా దిగాలి మరి. ఆ ఇప్పుడు, కాలవ నీళ్ళ కలకల వినపడుతుంది. ఒళ్ళంతా బంగారం చేసుకొని పరుగులుపెట్టే నీళ్ళు, గట్లకు తన్ని వొరుసుకుంటున్న నీళ్ళు – ఎన్ని నీళ్ళు! ఎక్కడికీ పరుగులు? నురగలు!

చెట్లపై చేరుతున్న పక్షుల కలకలలు. ఈ కాలవ గట్టు దారే మా ఊరు చేరుస్తుంది! ఎక్కడా వంకర లేని కాలవ, అటు ఇటు చెట్ల తలలు కలసిపోతున్నట్లు, నీటిపైకి కొమ్మలు.

ఆ మధ్యలో నుంచి, దూరంగా చూడండి –

ఓ తెరచాప, రాదారి పడవ, మనవేపే వస్తుంది.

తెరచాప నిండా గాలి నింపుకుని, వెనకనే పొద్దు వెలుగు దాచుకుని బద్దకంగా,

వయ్యారంగా కదులుతుంది. దగ్గరయ్యేకొద్దీ పక్షుల కిలకిలతోపాటు ఏదో పాట కూడా వినపడుతోంది.

మెల్లగా, మెలమెల్లగా మనల్ని దాటి వెళ్ళిపోతుంది. పడవ కదలికతో, అలలు ఒడ్డుకు తగులుతాయి.

జవరాలి కాలి అందెలు మ్రోగినట్లు!

అంతలోనే ఊరు దగ్గరవుతుంది. సాయంత్రం పొగ కాలవ నీటిమీద వేలాడుతుంటుంది. ఊళ్ళో అన్ని పొయ్యిలు పిడకలతో అంటుకుని ఉంటాయి! ఇక్కడే కాలవగట్టు దిగి, ఊరి దారి పట్టాలి. మెత్తటి ఇసక, చవిటి ఇసక! ఇళ్ళకెళుతున్న ఎడ్లబళ్ళు, చక్రాలు మెత్తగా ఇసుకలో తిరుగుతూ, ఎప్పుడో తిన్న గడ్డి నెమరేస్తూ, తెల్లని నురుగులు కక్కుతూ, బలిసిన ఎద్దులు!

పగలంతా పనిచేసినా అలసిపోని ఆసాములు, పలకరింపులు, ఒలుకులుదాటి, హరిజనవాడ దాటి, గవళ్ళ ఇళ్ళు దాటి ఎండు చేపల ఘాటు వాసనలో నుంచి కోమటి అరుగులు దాటి, మున్సబు దొడ్డి దాటి, పెద్ద అరుగుల వెంకయ్య మామ ఇంటి తర్వాత, మా ఇంటికి సన్న సందులో తిరిగి....

దూరంగా రామాలయంలో నూనెదీపం కనపడుతోంది. అప్పటికే చెరువు, చీకటిని కప్పుకుంది!

ఇంటర్ పరీక్షలు రాసి, ఈ రోజే బాబాయి ఇంటికి వచ్చాను. మా పిన్ని కూతురు తారక్క, “పరీక్షలు బాగా రాశావా” అని అడిగి ‘కొత్త సినిమా’ ‘మాయాబజార్’ చూశావా?’ అంది. నేను “ఆ....” అంటుండగానే.

“నరసయ్య మామ రెండో పెళ్ళి చేసుకున్నాడు” అని చెప్పింది. రాత్రి బాబాయితో పొలం పనులు గురించి అడిగితే “ఆకుమళ్ళకు రేపట్నించీ అరక కట్టాలి” అని పురమాయించాడు. మా ఉమ్మడి కుటుంబం వ్యవసాయం అంతా బాబాయే చూస్తుంటాడు. అన్ని శలవలకూ బాబాయి ఇంట్లోనే ఉండి వ్యవసాయం పనుల్లో సాయం చేయటం అలవాటు.

❖ ❖ ❖

మర్నాడు నరసయ్య మామ ఇంటికెళ్ళా, తారక్కతో...

*ఉత్తమ పురుషలో రాస్తున్న ఈ కథ ఓ స్త్రీ అంతరంగ మథనం. అందుకే ఉత్తమ స్త్రీ కథనం అందామా? కాలావధులు – పరిసరాల పరిధులు, వీటికి అతీతంగా ఈ వ్యక్తుల్ని – ఇందులో సంఘటనలనూ – అవీ నామమాత్రం – వ్యక్తులకి పేర్లు కూడా అవసరం లేని విధంగా కథను వినిపించాలనుకోవటం సాహసమే. మరి అలాంటి సాహసాలు చేయకపోతే – మర్త్యులు గంధర్వులెలా అవుతారు? ధూళి నుంచి మధూళి ఎలా లేస్తుంది? కన్నీటి చుక్కలో హరివిల్లు ఎలా విరుస్తుంది? ఇక వినండి...*

**కొం**దరికి జీవితంలో కొన్ని తొందరగా జరిగిపోతుంటాయి. పదకొండేళ్ళకే ఓణీలు వేశాను – పదిహేను నిండకనే మెట్రిక్ పూర్తిచేశాను. పదిహేడవ ఏటనే ఎమ్‌సెట్ రాశాను.

వయసుతోపాటు శరీరంలో వచ్చే మార్పులు గమనిస్తూనే వున్నాను. ఇవి బాహిరకమూ ఆంతరికమూను. అంతేనా – నాతోటివారు, కుటుంబం వారిలోని మార్పులూ గుర్తించకనూపోలేదు. పైట సింగారంతో గొంతులో వచ్చిన గందుతనం నాకే వినిపించింది! నెలసరి, చిమ్మిలి చిరాకులు – రొమ్ములు పొంగటం, కనురెప్పలు బరువెక్కటం, చనుమొనలు పదునెక్కటం, ఇవేమీ నా చదువుకు ఆటంకం కాలేదు.

మెడిసన్‌లో చేరిన కొత్తలో – ఒక కొత్త వాతావరణం – పరిచయం అయింది. కాస్త బెదురూ కలిగింది – కాని మొదటి అనాటమీ క్లాసు సంఘటన...

ఆ వెలుగు నీడల హాలులోకి అందరితోపాటు వెళ్ళాను. ఒక్కసారిగా ఏదో మందు వాసన గాలిలో ఘాటుగా కలిసిపోయివుంది. నాలుగు వరసల్లో తొట్టెలున్నాయి. నాతోపాటు పదిమంది అమ్మాయిలు పదహారుమంది అబ్బాయిలున్నారు. అనాటమీ అసిస్టెంటు ప్రొఫెసరు – ఒక అటెండరు – ఆ తొట్లలో ఏమున్నదో అన్న ఉత్సుకతే తలా ఒకచోటికి చేర్చింది. మరొక అయిదు నిమిషాలకు అయిదుగురు అమ్మాయిలు మూర్ఛపోయారు. మరో ముగ్గురు బైటకు పరుగుపెట్టారు – వాంతి చేసుకోవటానికి.

ఇక అబ్బాయిలు – సగం పైగా ఇదే పరిస్థితి!

నాతోపాటు మరో అమ్మాయి స్థిరంగానే వుంది. అప్పుడే నాకు నా ఎదురుగా వున్న తొట్టెలో వున్న మానవుణ్ణి చూసినప్పుడు అతని ముఖంలోని బాధ అలాగే మృత్యువులో చేరి ఘనీభవించిపోయింది. చేతులు, రెండు ప్రక్కలా దీనంగా వాలిపోయి వున్నాయి. మోకాళ్ళవరకు వంగిన కాళ్ళు నీరంతా పోయి, ఎండిపోయి ఉన్నాయి. తొట్టిలో ఫార్మాల్డిహైడ్ ద్రవంలో తన రహస్యాలు కనుక్కోమని ఆహ్వానిస్తున్న 'ఆ డెడ్ బాడీ'ని చూసి నిలబడినపుడే నాకు జీవితం మీద నమ్మకం కలిగింది. మరణం మీద బెరుకూ పోయింది. ఇది కూడా పద్దెనిమిది ఏళ్ళకే జరిగిపోయింది.

అప్పటివరకూ ఈ విషయాలపై ఆలోచనలు పోయినా యౌవనారంభపు వసంతంలో ఆకులు రాలటం కూడా చూసి జీవితంలో 'విషాద'మంటే అవగాహన కలిగింది. కానీ ఇదే నా తదుపరి జీవితానికి పునాదులని ఇప్పుడే నాకెలా తెలుస్తుంది?!

అదే కొన్నికొన్ని కొందరి జీవితాలలో తొందరగా జరిగిపోతాయి.

✤ ✤ ✤

రెండో సంవత్సరంలో ఒకరిద్దరు వెంటబడినా అదీ నా అందాన్ని చూసి కాదు. వారి వయసు వేడికి ఒక తోడు, ఆడుకోవటానికి ఆడది కావాలి కదా – అందుకే అనుకున్నాను. అదీ నా అందంమీద నా నమ్మకం. కాని అడపాతడపా నా గొంతులోని గందుతనం గుర్తించిన వాళ్ళు, పాడమని ప్రోత్సహించేవాళ్ళు, నాకూ కూనిరాగాల నుండి, రాగాల స్పృహ రావటానికి చాలాకాలమే పట్టిందని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Parijatam**

* * *